తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం
సూర్యపేట
యాద్రాద్రి భువనగిరి
సోమవారం
07 సెప్టెంబర్ 2026
పేజీలు : 8
Follow :

# మంత్రి పదవితో మునుగోడుకు మహర్దశ!

- రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి వస్తే అభివృద్ధికి మరింత ఊతం
- రోడ్లు, డ్రైనేజీ, లైటింగ్, హాస్టళ్లు, విద్య, వైద్య సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెడితే రూపురేఖలే మారే అవకాశం




**మర్రిగూడ, సెప్టెంబర్ 6 (జనంసాక్షి)** హైదరాబాద్‌కు సమీపంలో ఉన్న మునుగోడు నియోజకవర్గం అభివృద్ధిలో కొత్త అధ్యాయానికి సిద్ధమవుతోంది. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న మౌలిక వసతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు రాజకీయ సంకల్పం, ప్రభుత్వ సహకారం మరింత బలపడాల్సిన అవసరం ఉంది. ఈ నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే కోమటరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి లభిస్తే మునుగోడుకు మరింత రాజకీయ ప్రాధాన్యత పెరిగి, భారీ స్థాయిలో నిధులు తీసుకువచ్చే అవకాశం ఉంటుందని కాంగ్రెస్ శ్రేణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.

**మంత్రి పదవి వస్తే మరింత వేగం**

నియోజకవర్గానికి మంత్రి ప్రాతినిధ్యం లభిస్తే ప్రభుత్వ శాఖలతో సమన్వయం మరింత సులభమవుతుందని, పెండింగ్ పనులకు త్వరితగతిన అనుమతులు, నిధులు సమకూర్చుకునే అవకాశం ఉంటుందని స్థానికులు భావిస్తున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, వీధిలైట్లు వంటి మౌలిక వసతులకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.

**మర్రిగూడ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక**

మునుగోడు నియోజకవర్గంలో కీలక మండల కేంద్రంగా ఉన్న మర్రిగూడ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తే ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుంది. మండల కేంద్రాన్ని ఆధునిక వసతులతో అభివృద్ధి చేయడంతో పాటు గ్రామాలను అనుసంధానించే లింక్ రోడ్లు, సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, సెంట్రల్ లైటింగ్ వంటి పనులకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉంది.

**విద్య.. వైద్యం.. సంక్షేమానికి పెద్దపీట**

ఎస్సీ హాస్టల్, ఇతర విద్యా వసతులను మెరుగుపరచడంతో పాటు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య సదుపాయాలను బలోపేతం చేయాలని ప్రజలు కోరుతున్నారు. వైద్య సేవలు, విద్యా వసతులు అందుబాటులోకి వస్తే గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుంది.

**గ్రామ పంచాయతీలకు నిధులే కీలకం**

గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగంగా జరగాలంటే పంచాయతీలకు అవసరమైన నిధులు అందుబాటులో ఉండాలి. నిధులు సమకూరితే సర్పంచులు స్థానిక అవసరాలకు అనుగుణంగా రోడ్లు, డ్రైనేజీలు, వీధిలైట్లు, తాగునీటి సదుపాయాలను మెరుగుపరిచే అవకాశం ఉంటుంది.

**ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం**

ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతంగా మునుగోడుకు ఉన్న ప్రత్యేక నేపథ్యాన్ని దృష్టిలో పెట్టుకుని స్వచ్ఛమైన తాగునీటిని ప్రతి గ్రామానికి అందించడంపై ప్రత్యేక దృష్టి అవసరం. సురక్షిత తాగునీటి సరఫరా పూర్తిస్థాయిలో అందితే ప్రజల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపడతాయి.

**అభివృద్ధికి రాజకీయ ప్రాధాన్యత అవసరం**

మంత్రి పదవి ఒక్కటే అభివృద్ధికి పరిష్కారం కాకపోయినా మంత్రి పదవి ద్వారా వచ్చే అదనపు రాజకీయ ప్రాధాన్యత, ప్రభుత్వ శాఖలతో సమన్వయం, నిధుల సాధనలో ఉండే అవకాశాలను సమర్థవంతంగా వినియోగిస్తే మునుగోడు అభివృద్ధికి మరింత వేగం రావచ్చు.ప్రస్తుతం మునుగోడు ప్రజల ఆశలు కూడా ఇదే. పెండింగ్ పనులు పూర్తవాలి.. కొత్త అభివృద్ధి పనులు ప్రారంభం కావాలి.. మర్రిగూడతో పాటు అన్ని మండల కేంద్రాలు అభివృద్ధి చెందాలి.. గ్రామీణ మౌలిక వసతులు బలోపేతం కావాలి.రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి లభిస్తే ఈ అవకాశాలను ఎంత సమర్థవంతంగా వినియోగిస్తారన్నదే మునుగోడు అభివృద్ధికి కీలకంగా మారనుంది.



## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన డిసిసి ప్రధానకార్యదర్శి మేకల రాజేందర్ రెడ్డి

**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 6 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నల్గొండ జిల్లాలో పర్యటనలో సందర్భంగా ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. నకిరేకల్?లో నిర్మించిన వంద పడకల ఆస్పత్రిని సీఎం ప్రారంభించారు. అనంతరం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల, తెలంగాణ పబ్లిక్ స్కూల్, ప్రభుత్వ కార్యాలయాల సముదాయం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. సీఎం రాక సందర్భంగా అధికారులు పటిష్ట ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డిని డిసిసి ప్రధాన కార్యదర్శి మేకల రాజేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి నల్గొండ డిసిసి ప్రధాన కార్యదర్శి మేకల రాజేందర్ రెడ్డిని ఆప్యాయంగా పలకరించి **మిగతా 2లో**

## డాక్టర్ కె. మల్లికార్జున్‌కు శిక్షా రత్న అవార్డు



**నల్గొండ, సెప్టెంబర్ 6, (జనం సాక్షి):** నల్గొండ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఇంగ్లీష్ అధ్యాపకుడిగా పనిచేస్తున్న డాక్టర్ కె. మల్లికార్జున్‌కు ప్రతిష్టాత్మక శిక్షా రత్న అవార్డు లభించింది. హైదరాబాద్‌లోని రామచంద్ర మిషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న కన్హా మెడిటేషన్ సెంటర్‌లోని హరి యూనివర్సిటీలో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ మల్లికార్జున్ ఈ అవార్డును అందుకున్నారు. ఉపాధ్యాయ వృత్తిలో ఆయన అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తిస్తూ తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ శ్రీ వి. బాలకృష్ణారెడ్డి, హరి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ కె. మల్లికార్జున్ చేతుల మీదుగా ఈ అవార్డును అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ కె. మల్లికార్జున్ మాట్లాడుతూ తనకు శిక్షా రత్న అవార్డు లభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందని, భవిష్యత్తులో విద్యార్థులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.డాక్టర్ మల్లికార్జున్‌కు ఈ అవార్డు లభించడం కళాశాలకు ఎంతో గర్వకారణమని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె. శ్రీనివాసరాజు తెలిపారు. ఇంగ్లీష్ విభాగాధిపతి ఈ. రామ్‌రెడ్డి, లైబ్రేరియన్ శ్రీ రాజారాం, ఇతర అధ్యాపక బృందం డాక్టర్ కె. మల్లికార్జున్‌ను అభినందించారు.ఈ సందర్భంగా అవార్డు అందుకున్న డాక్టర్ కె. మల్లికార్జున్ కళాశాల ప్రిన్సిపల్‌కు, తోటి అధ్యాపకులకు, మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.



## అంగరంగ వైభవంగా ముత్యాలమ్మ జాతర

**హుజూర్ నగర్, సెప్టెంబర్ 6 (జనంసాక్షి):** పట్టణంలో అంగరంగ వైభవంగా ముత్యాలమ్మ జాతర ఘనంగా నిర్వహిస్తున్నట్లు ముత్యాలమ్మ జాతర నిర్వాహకులు తెలిపారు. ఆదివారం పెద్ద ముత్యాలమ్మ తల్లికి ఘనంగా మహిళలు బోనాలు ఎత్తి, ప్రజలు కోళ్లు, మేకపోతుల మొక్కులను చెల్లించి, మహిళలు బోనాలు అమ్మవారికి సమర్పించి ప్రజలంతా అమ్మవారిని దర్శించుకున్నారు. నేడు సోమవారం చిన్న ముత్యాలమ్మ తల్లికి, పదో తేదీన కనకదుర్గమ్మ అమ్మవారి జాతర ఉత్సవాలు జరగనున్నాయి. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు వారు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. జాతరలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ముత్యాలమ్మ జాతర ప్రశాంతంగా ఉంచేందుకు భక్తులు, ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజలు పోలీసులకు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. జాతరలో రైతులు ట్రాక్టర్లలో రంగురంగుల ప్రభలు కట్టి జాతరలో పాల్గొని దేవాలయం చుట్టూ ప్రదర్శనలు చేపట్టారు. అమ్మవారి దయవల్ల వర్షాలు సమృద్ధిగా కురిసి, పాడి పంటలు పండి ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నారు.

# ప్రైవేట్ భవనమని తెలిసినా చర్యలేవి?

- కరెంట్ అధికారుల ముసుగులో అక్రమార్జన
- డైరెక్ట్ కనెక్షన్ ప్రైవేట్ నిర్మాణానికేనని స్పష్టమైనా వీడని మొద్దునిద్ర
- పత్రికల్లో కథనాలు వచ్చినా అటువైపు చూడని అధికారులు
- మాడుగులపల్లి ఏఈ అక్రమాలపై జిల్లా అధికారులు స్పందించేనా?



**మాడుగులపల్లి, సెప్టెంబర్ 6 (జనంసాక్షి ):** మాడుగులపల్లి – కొత్తగూడెం గ్రామాల మధ్య నిర్మిస్తున్నది పూర్తిగా ఒక ప్రైవేట్ భవనమని, అక్కడ వాడుతున్నది అక్రమ కరెంట్ కనెక్షన్ అని ఊరందరికీ కంటికి కనిపిస్తూ స్పష్టంగా తెలిసిన విషయమే పత్రికల్లో కథనాలు వచ్చి, ట్రాన్స్‌ఫార్మర్ నుంచి నేరుగా సర్వీస్ వైర్లు కలిపిన దృశ్యాలు ఆధారాలతో సహా బయటపడి రోజులు గడుస్తున్నా విద్యుత్ శాఖ అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్టు వ్యవహరించడనీ వెనుక అసలు మర్మమేంటో అర్థం కాక ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు.

**అందరికీ తెలిసినా.. కరెంట్ అధికారుల నాటకాలు!**

అది ప్రైవేట్ బిల్డింగ్ అని, దానికి ఎటువంటి అధికారిక పర్మిషన్ గానీ, మీటర్ గానీ లేవని స్థానిక ప్రజలందరికీ క్లియర్ గా తెలుసు కానీ క్షేత్రస్థాయిలో చూడాల్సిన ఏఈ మాత్రం కళ్ళుండి చూడలేని గుడ్డివాడిలా నటిస్తున్నారని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు నిబంధనల ప్రకారం ప్రైవేట్ భవన నిర్మాణాలకు తాత్కాలిక (కమర్షియల్ /టెంపోరరీ) కనెక్షన్ తీసుకొని, మీటర్ ద్వారా బిల్లు చెల్లించాలి కానీ ఇక్కడ మాత్రం వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్ నుంచే నేరుగా దొంగ కరెంటు వాడుతుంటే అధికారులకు కనిపించకపోవడం వెనుక భారీగా ముడుపులు ఎగబడ్డాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**రైతుల మీద ప్రతాపం ప్రైవేట్ వ్యక్తులకు దండాలు!**

సాధారణ రైతులు తమ పొలాల వద్ద చిన్న లైన్ మార్పులన్నా, కనెక్షన్ ఇవ్వాలన్నా ఎస్టిమేషన్ల పేరుతో వేధిస్తూ తిప్పించుకునే అధికారులు, ప్రైవేట్ భవన యజమానులకు మాత్రం రెడ్ కార్పెట్ పరుస్తున్నారని రైతాంగం ఆక్రోశం వెళ్లబోస్తోంది డైరెక్ట్ కనెక్షన్ వల్ల ట్రాన్స్‌ఫార్మర్లు ఓవర్ లోడ్ అయి కాలిపోతే, తమ పంట పొలాలకు విద్యుత్ అందక తాము నష్టపోవాలా అని రైతులు ప్రశ్నిస్తున్నారు.

**ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించరా?**

పత్రికా కథనాలు వచ్చినా, అందరికీ తెలిసిన ప్రైవేట్ అక్రమ కనెక్షన్‌ను తొలగించకుండా కరెంట్ సిబ్బంది కాలయాపన చేస్తుండటంపై విమర్శలు తీవ్రమవుతున్నాయి ఇప్పటికైనా జిల్లా విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు తక్షణమే జోక్యం చేసుకొని, మాడుగులపల్లి ఏఈ తీరుపై సమగ్ర విచారణ జరిపి, సదరు ప్రైవేట్ భవనానికి ఇచ్చిన అక్రమ కనెక్షన్‌ను తొలగించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రాంతీయ ప్రజలు, రైతులు డిమాండ్ చేస్తున్నారు.

### సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన డిసిసి ప్రధానకార్యదర్శి మేకల రాజేందర్ రెడ్డి

యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లో బలంగా తీసుకెళ్లాలని కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ట కోసం పనిచేయాలని సూచించారు. అనంతరం మేకల రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. బీఆర్ఎస్? పార్టీపై విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వివరించారు. వారివెంట డిసిసి కార్యవర్గం, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బహుజన సమాజ్ పార్టీలో చేరికలు

**ఆత్మకూర్ (ఎం) జనంసాక్షి సెప్టెంబర్ (06):** బహుజన సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రాహీ శేఖర్ సమక్షంలో ఆత్మకూర్ మండలం లో ని రాయిపల్లి గ్రామానికి చెందిన వారు పార్టీలో చేరారు. జిల్లా అధ్యక్షుడు గంధమల్ల లింగస్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో అడ్వకేట్ సిద్దిరాములు, జహంగీర్, దుర్గప్రసాద్, రాము, శ్యామ్, సాయి కిరణ్ ల కు కండువాలు కప్పి పార్టీ లో కి ఆహ్వానించారు. అనంతరం వారికి కాన్షిరాం జీవిత చరిత్ర పుస్తకాలను అందజేశారు.పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలిపారు.






## కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలు, నెరవేరని హామీలపై మాడుగులపల్లిలో బి ఆర్ ఎస్ నాయకుల నిరసన

**మాడుగులపల్లి సెప్టెంబర్ 6 (జనంసాక్షి ):** ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ, మాజీ శాసన సభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి ఆదేశాల మేరకు నల్లగొండ జిల్లా మాడుగులపల్లి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిరసన కార్యక్రమం, ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షుడు పుల్లెంల ఏడుకొండలు ముఖ్య అతిథిగా హాజరైన మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కందిమల్ల నరేందర్ రెడ్డి మాట్లాడారు ఎన్నికల్లో మాయమాటలు చెప్పి,నేటికీ ప్రజలకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందడం లేదని మండిపడ్డారు హామీలను నెరవేర్చడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ వెంటనే నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మల్లెపల్లి వెంకన్న,వెన్న శ్రవణ్ రెడ్డి, నాయకులు గాద వివేక్ రెడ్డి, నేలపట్ల లక్ష్మయ్య, వార్డు మెంబర్లు కోడూరు జ్యోతి సైదులు, కలగొని చంద్రకళ బాలయ్య, మాధవ రెడ్డి, సైదిరెడ్డి, రామకృష్ణ, శ్రవణ్, జానయ్యలతో పాటు పలువురు పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విద్యతో పాటు నైతిక విలువలు నేర్పాలి




**ఖమ్మం కార్పొరేషన్, సెప్టెంబర్ 6 (జనంసాక్షి )** జమాతే ఇస్లామీ హింద్ ఖమ్మం సెంట్రల్ శాఖ ఆధ్వర్యంలో అజీజ్ గల్లీలోని జమాత్ కార్యాలయంలో మహిళా విద్యావేత్తల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సెంట్రల్ శాఖ అధ్యక్షురాలు అస్ఫియా అంజుమ్ అధ్యక్షత వహించారు.సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ రేహానా మాట్లాడుతూ సమాజంలోని ప్రతి ఒక్కరూ ఐక్యత, పరస్పర గౌరవం, సహకారంతో కలిసి పనిచేయాలని అన్నారు. సమస్యల పరిష్కారానికి వివిధ వర్గాల ప్రజలు పరస్పరం చర్చించుకుని, ఒకరి అభిప్రాయాలను మరొకరు గౌరవించుకోవాలని సూచించారు.సమస్యలను ఎదుర్కొంటున్న బాధితులకు ఆహారం, వైద్యం, విద్య, ఆర్థిక సహాయం, మానసిక ధైర్యం అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఎలాంటి వివక్ష లేకుండా ప్రతి ఒక్కరినీ సమానంగా చూడాలని, అందరూ కలిసికట్టుగా పనిచేసినప్పుడే శాంతియుతమైన, న్యాయమైన, ప్రేమతో కూడిన సమాజాన్ని నిర్మించగలమని పేర్కొన్నారు.డాక్టర్ అమీరా మాట్లాడుతూ మానవులందరూ పరస్పరం సోదర సోదరీమణులుగా భావించుకుని, ఒకరినొకరు గౌరవించు కున్నప్పుడే సమాజంలో శాంతి, సామరస్యాలు మరింత పెంపొందుతాయని అన్నారు. పరస్పర గౌరవం, మానవత్వం సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమని పేర్కొన్నారు.జమాతే ఇస్లామీ హింద్ నగర శాఖ అధ్యక్షురాలు అస్మా అంజుమ్ మాట్లాడుతూ ప్రవక్త ముహమ్మద్ జీవితం మనందరికీ ఆదర్శప్రాయమని అన్నారు. ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న మహిళా విద్యావేత్తలు కే. స్వాతి, ఎస్. మీనా, అర్షియా, డాక్టర్ జేబా నస్రీన్, డాక్టర్ హీనా, నాసిహా, షమీమ్, నసీమా, సపూరా, సఫియా పర్వీన్, కలీషా, అతియా ముంతాజ్, వసీం, గుల్రేజ్, మతీన్ తదితరులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

## దీర్ఘకాలిక అనారోగ్యం తాళలేక మహిళా ఆత్మహత్య

**కొత్తగూడెం క్రైమ్, సెప్టెంబర్ 06(జనం సాక్షి):** పాల్వంచ మండలం నగరారం గ్రామ పంచాయతీ పరిధిలోని రేపల్లెవాడలో తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి. గత కొంతకాలంగా తీవ్రమైన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న నారకట్ల నాగమ్మ (50) అనే మహిళ ఆదివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్పడింది. రేపల్లెవాడకు చెందిన నారకట్ల నాగమ్మ గత 5 సంవత్సరాలుగా కిడ్నీ సంబంధిత వ్యాధులు, నరాల బలహీనత మరియు బీపీ (రక్తపోటు) సమస్యలతో తీవ్రంగా బాధపడుతోంది. కుటుంబ సభ్యులు ఆమెకు ప్రైవేటు మరియు ప్రభుత్వ ఆసుపత్రులలో ఎంత వైద్యం చేయించినప్పటికీ ఆరోగ్యం మెరుగుపడలేదు. తన అనారోగ్యం వల్ల కుటుంబానికి భారం అవుతున్నానని, జీవితంపై విరక్తి చెంది తరచూ తీవ్ర మనోవేదనకు గురయ్యేది.?ఈ క్రమంలో సెప్టెంబర్ 05న ఉదయం కుటుంబ సభ్యులు పనుల నిమిత్తం బయటకు వెళ్లారు. కుమారుడు దుర్గాప్రసాద్ కూలీ పనికి వెళ్లగా, మిగిలిన కుటుంబ సభ్యులు కూడా పనులకు వెళ్లారు. సాయంత్రం 3:30 గంటల ప్రాంతంలో కుమారుడు ఇంటికి తిరిగి వచ్చి చూడగా, నాగమ్మ ఇంటి ముందు భాగంలో ఉన్న ఐరన్ పైపుకు తాడుతో ఉరివేసుకొని వేలాడుతూ కనిపించింది.వెంటనే గమనించిన కుమారుడు మరియు స్థానికులు తాడు కోసి ఆమెను కిందకు దించి, చికిత్స నిమిత్తం పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే, ఆసుపత్రిలో పరిశీలించిన వైద్యులు ఆమె అప్పటికే మృతి చెందినట్లు ధృవీకరించారు.మృతురాలి కుమారుడు నారకట్ల దుర్గాప్రసాద్ ఇచ్చిన రాతపూర్వక ఫిర్యాదు మేరకు పాల్వంచ రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

## పాల్వంచ ప్రెస్ క్లబ్ లో ఘనంగా జర్నలిస్టు డే వేడుకలు



**కొత్తగూడెం క్రైమ్, సెప్టెంబర్ 06 (జనం సాక్షి):** పాల్వంచ ప్రెస్ క్లబ్ ప్రాంగణంలో జర్నలిస్టుల దినోత్సవ వేడుకలను ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అత్యంత వైభవంగా ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు, సీనియర్ జర్నలిస్టులు కేక్ కట్ చేసి ఒకరికొకరు శు భాకాంక్షలు తెలుపుకున్నారు.?సమాజంలో జరుగుతున్న మార్పులను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. సమాజ శ్రేయస్సు కోసం అహర్నిశలు శ్రమిస్తున్న పాత్రికేయుల రక్షణకు ప్రత్యేక చట్టాలు అమలు చేయాలని, ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అబ్బూరం, సెక్రటరీ సంగీతం లెనిన్, ఉపాధ్యక్షులు జగదీష్, సీనియర్ జర్నలిస్టు నరసింహారావు, సంజీవ్, శ్రీనివాసరావు, కృష్ణమూర్తి, పుల్లారావు, పవన్ కుమార్, సందీప్, కిషోర్, ఫణి, నాగరాజు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

## పురిమళ్ళ ఫౌండేషన్ పురస్కారాల పండుగ



**ఖమ్మం కార్పొరేషన్, సెప్టెంబర్ 6( జనంసాక్షి)** పురిమళ్ళ ఫౌండేషన్ 8వ వార్షికోత్సవ సందర్భంగా ఖమ్మంలోని మంచికంటి మీటింగ్ హాల్‌లో ఆదివారం నిర్వహించిన పురస్కారాల పండుగ వైభవంగా వేడుకగా జరిగింది. తొలుత భోగోజు సముద్రమ్మ-పురుషోత్తం, పురిమళ్ళ శ్రీరాములు, పద్మజ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం దాసరోజు శ్రీనివాస్ అధ్యక్షతన కథలు, కవితల పుస్తకాల ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా భోగోజు సముద్రమ్మ-పురుషోత్తం స్మారక పురస్కారాన్ని ప్రముఖ సాహితీవేత్త చిమ్మపూడి శ్రీరామమూర్తికి పురిమళ్ళ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పురిమళ్ళ సునంద, భోగోజు ఉపేందర్‌రావు అందచేశారు. అనంతరం కథల పుస్తకాన్ని నామా పురుషోత్తం పరిచయం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర సాహిత్య అకాడమీ సభ్యులు, ప్రముఖ కవి, విమర్శకులు ప్రసేన్ మాట్లాడుతూ నిర్విఘ్నంగా సాహిత్య సేవ చేయడం ప్రశంసనీయ అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో కథలు కవితలు పోటీలు నిర్వహించి నగదు బహుమతి ఇవ్వడమే కా కుండా వారి రచనలను పుస్తకంగా తీసుక రావడం అభినందనీయమన్నారు. అంతే కాకుండా బాల సాహిత్యాన్ని ప్రోత్సహిస్తూ విద్యార్థుల రచనలు పుస్తకంగా తీసుకువచ్చి వారిచేత ఆవిష్కరించడం గొప్ప విషయం అన్నారు. కాళోజీ అవార్డు గ్రహీత సీతారాం, ప్రముఖ రచయిత్రి కొండపల్లి నిహారిణీ, బాలసాహితీ వేత్త మధుసూదన్ రాజు, ఎస్వి యూనివర్సిటీకి చెందిన బ్రహ్మానందరెడ్డి, ప్రముఖ సామాజిక వేత్త పారుపల్లి ఝాన్సీ, సామాజిక చైతన్య వేదిక సుమతి తదితరులు సభనుద్దేశించి మాట్లాడుతూ పురిమళ్ల ఫౌండేషన్ సేవలను కొనియాడారు. అనంతరం కథల, కవితల విజే తలకు నగదు పురస్కారాలు అందచేశారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన కవులు స్పందన తెలి పారు. ఈ కార్యక్రమంలో అక్షరాలతోవ నిర్వా హకులు నామా పురుషోత్తం రావమ ల్ల ఉపేం దర్ ఖమ్మం సాహితీ మిత్రులు పాల్గొన్నారు.

# ప్రచారానికి బోణీ ప్రారంభోత్సవానికి గ్రహణం!



- అభంగాపురంలో సిద్ధమైనా ప్రారంభానికి నోచుకోని సమభావన సంఘం భవనం
- అధికారుల నిర్లక్ష్యం రాజకీయ వర్గపోరుతో మహిళలకు తిప్పలు
- ఓట్లొస్తే గుర్తొచ్చే ఊరు అభివృద్ధిలో మాత్రం చిట్టచివర

మాడుగులపల్లి, సెప్టెంబరు 6( జనం సాక్షి): ఎన్నికలొస్తే చాలు నాగార్జునసాగర్ నియోజకవర్గంలో ఏ రాజకీయ పార్టీ నాయకుడికైనా ప్రచారం ప్రారంభించడానికి అభంగాపురం గ్రామే శుభసూచకం బోణీ కొట్టడానికి ఈ ఊరి బాట పట్టే నాయకులు, అధికారంలోకి వచ్చాక మాత్రం గ్రామాన్ని పట్టించుకోవడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలం అభంగాపురం గ్రామంలో మహిళా సంఘాల కోసం నిర్మించిన సమభావన సంఘం (సమైక్య) భవనం నిర్మాణం పూర్తయి నెలలు గడుస్తున్నా నేటికీ ప్రారంభోత్సవానికి నోచుకోకపోవడమే ఇందుకు సజీవ సాక్ష్యం

**పోటీపడి ప్రచారం తీరా వేళకి నిర్లక్ష్యం!**

సాగర్ నియోజకవర్గంలో ఏ పార్టీ ప్రచారమైనా అభంగాపురం నుంచే మొదలవుతుంది కానీ గ్రామ అభివృద్ధి పనుల విషయానికి వచ్చేసరికి ప్రజాప్రతినిధులు వెనకడుగు వేస్తున్నారు. రూ. లక్షలు వెచ్చించి మహిళా సమాఖ్య కోసం సకల సౌకర్యాలతో భవనాన్ని నిర్మించారు పనులు పూర్తయి అన్ని అర్హత సాధించినా, అధికారుల అలసత్వం, స్థానిక నాయకుల రాజకీయ ఒత్తిళ్ల కారణంగా తాళాలు తెరుచుకోవడం లేదు.

**ఎవరి రిబ్బన్ కటింగ్ వారిదే పట్టుబట్టు!**

భవనాన్ని ఏ నాయకుడి చేతుల మీదుగా ప్రారంభించాలనే క్రెడిట్ గేమ్ లో అధికారులు నలిగిపోతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి నాయకుల రాజకీయ ఆధిపత్య పోరు వల్లే అధికారులు భవనాన్ని ప్రారంభించకుండా కాలయాపన చేస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు భవనం అందుబాటులోకి రాకపోవడంతో మహిళా సంఘాల సమావేశాలు నిర్వహించుకోవడానికి, ఆర్థిక లావాదేవీలు జరుపుకోవడానికి మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

**ఇప్పటికైనా అధికారులు స్పందించాలి!**

ఓట్ల కోసం గ్రామాన్ని వాడుకోవడం కాదని, పూర్తయిన అభివృద్ధి ఫలాలను ప్రజలకు అందించడంలో ప్రాధాన్యం చూపాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు అధికారులు రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా, తక్షణమే స్పందించి సిద్ధంగా ఉన్న సమభావన సంఘం భవనాన్ని ప్రారంభించి మహిళల వినియోగంలోకి తీసుకురావాలని స్పష్టం చేస్తున్నారు.

## వెయ్యి రోజుల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పల్లెలు ధ్వంసం

### పడకేసిన పారిశుద్ధ్యం: మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్



హాలియా జనంసాక్షి సెప్టెంబర్ 6 రాష్ట్రంలో 1000 రోజుల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో గత శాసనసభ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు పరచకపోవడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రోడ్డు రోకో నిరసన కార్యక్రమం నిడమనూర్ మండల కేంద్రంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై, పోరకబట్టి రోడ్లపై ఊడ్చి పారిశుద్ధ్య కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబాన్ని తిట్టడం, విమర్శించడం తప్ప ఈ వెయ్యి రోజుల కాలంలో కొత్తగా రాష్ట్రానికి గానీ, గ్రామీణ అభివృద్ధి కానీ చేసింది ఏమీ లేదని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో పల్లెల్లో పారిశుద్ధ్యం లోపించి, అభివృద్ధి పడకేసిందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో గ్రామ పంచాయతీలు అభివృద్ధికి దూరమయాయని, గడిచిన 33 నెలల కాలంలో గ్రామీణ అభివృద్ధికి, పల్లెల ప్రగతికి రాష్ట్ర ప్రభుత్వం చేసింది ఏమీ లేదని నోముల భగత్ కుమార్ పేర్కొన్నారు. గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని గత బీఆర్ఎస్ ప్రభుత్వం భావించి, గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్య స్థాపన కోసం కృషి చేస్తే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ అభివృద్ధిని, పల్లె ప్రగతిని తుంగలో తొక్కిందని ఆయన ఆరోపించారు. దోచుకోవడం, దాచుకోవడమే కాంగ్రెస్ పార్టీ నాయకులకు నైజం అయిపోయిందని, రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలనలో గ్రామ పంచాయతీలలో అభివృద్ధి కుంటుపడిందని, వీధి లైట్లు కూడా వేసుకునే పరిస్థితి లేదని మాజీ ఎమ్మెల్యే అన్నారు. వెయ్యి రోజులైనా రాష్ట్ర ముఖ్యమంత్రి తీరు మారలేదని, గతంలో ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు మాట్లాడిన విధంగానే ప్రస్తుతం కూడా ముఖ్యమంత్రి అలాగే మాట్లాడుతున్నాడని, అది ఆయన స్థాయికి తగినది కాదని నోముల భగత్ కుమార్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనను రాష్ట్ర ప్రజలు పూర్తిగా వ్యతిరేకిస్తున్నారని, వచ్చే రెండు ఏళ్లలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని ప్రజలు బొందపెట్టడం ఖాయమని ఆయన ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ కు ఉత్తమ సేవ అవార్డు

### అవార్డు అందజేసిన మాజీ గవర్నర్ దత్తాత్రేయ



ఆత్మకూర్ (ఎం) (06) జనంసాక్షి సెప్టెంబర్ హైదరాబాద్ లో ని రవీంద్ర భారతిలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మాతృదేవోభవ సత్సంగ్ మరియు సావిత్రి బాయ్ ఉమెన్స్ వెల్ఫేర్ సొసైటీ వాళ్ళ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆత్మకూర్(ఎం) మాజీ సర్పంచ్ బీసు చందర్ గౌడ్ కి ఆత్మకూర్(ఎం) గ్రామానికి చేసిన సేవ కార్యక్రమాలు గుర్తింపుగా మాజీ గవర్నర్ శ్రీ బండారు దత్తాత్రేయ చేతుల మీదిగా ఉత్తమ సేవ అవార్డు అందించటం జరిగింది. అనంతరం ఉత్తమ సేవ అవార్డు గ్రహీత మాజీ సర్పంచ్ బిసు చందర్ గౌడ్ మాట్లాడుతు గ్రామానికి నా యొక్క సహాయ సహకారాలు ఎల్లపుడు ఉంటాయి అని అన్నారు.

# దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ రాజీనామా చేయాలి

### - రోడ్ల ఆధారాలతో బీఆర్ఎస్ సంచలన సవాల్.. బినామీ ఆస్తులపై బహిరంగ చర్చకు సిద్ధం




పి.ఏ.పల్లి, సెప్టెంబర్ 06 (జనంసాక్షి): నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే బాలు నాయక్ వెంటనే రాజీనామా చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. అంగడిపేట చౌరస్తాలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకుల ఆరోపణలకు రోడ్లకు సంబంధించిన ప్రొసీడింగ్స్, ఇతర ఆధారాలను చూపిస్తూ సమాధానం ఇచ్చారు. పి.ఏ.పల్లి మండలంలో గత పదేళ్లలో ఒక్క రోడ్డు కూడా వేయలేదని ఎమ్మెల్యే బాలు నాయక్ చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ నాయకులు ఖండించారు. మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ హయాంలో పూర్తయిన పి.ఏ.పల్లి?మునవత్ తండా రోడ్డుకు రూ. 1.90 కోట్లు అంగడిపేట రోడ్డుకు రూ. 1.90 కోట్లు, సూర్యపల్లి?గుడిపల్లి రోడ్డుకు రూ. 2.72 కోట్లు, కేశవపల్లి?గుడిపల్లి సీసీ రోడ్డుకు రూ. 1.60 కోట్లతో చేపట్టిన పనులకు సంబంధించిన ప్రొసీడింగ్స్ను వారు ప్రదర్శించారు. గుడిపల్లి హెడ్క్వార్టర్ రోడ్లకు సంబంధించిన ఆధారాలను కూడా చూపించారు. ఎమ్మెల్యే 100 రోజుల్లో పూర్తి చేస్తామని హామీ ఇచ్చిన రోడ్డు పనులు 1000 రోజులు అవుతున్నా పూర్తి కాలేదని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. రూ. 8.40 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టాల్సిన మోసంగి?ముసలమ్మ చెట్టు రోడ్డు పనులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో మంజూరైన 23 ఆయకట్టు రోడ్లు అప్పటి జెడ్పీటీసీ కీర్తిశేషులు తేర గోవర్ధన్రెడ్డి ప్రత్యేక జీవోల ద్వారా తీసుకువచ్చిన నిధులతోనే పూర్తయ్యాయని, వాటి విషయంలో బాలు నాయక్కు ఎలాంటి సంబంధం లేదని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. అదే విధంగా రవీంద్ర కుమార్ వంశపారంపర్య ఆస్తులపై విమర్శలు చేయడం సరికాదని అన్నారు. ఎమ్మెల్యే బాలు నాయక్ కుటుంబీకుల పేరిట ఉన్నాయని వారు ఆరోపిస్తున్న కార్లు, లోయపల్లి ప్రాంతంలోని భూములు, కార్పొరేట్ ఆసుపత్రి పెట్టుబడులపై అంగడిపేట చౌరస్తాలో బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. ఈ ఆరోపణలపై సంబంధిత వ్యక్తుల వివరణ అందుబాటులో లేదని వారు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు అవుతున్నా పి.ఏ.పల్లి మండలానికి కొత్త నిధులకు సంబంధించిన ప్రొసీడింగ్స్ తీసుకురాలేదని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. అంగన్వాడీ, రేషన్ డీలర్షిప్ల కేటాయింపుల్లో అక్రమాలకు పాల్పడుతున్నారన్న ఆరోపణలను కూడా వారు చేశారు.

**సెప్టెంబర్ 8న రాస్తారోకో**

గ్రామీణ ప్రాంతాల్లో త్రీ-ఫేజ్ విద్యుత్ సరఫరాలో కోతలను నిరసిస్తూ సెప్టెంబర్ 8న భారీ రాస్తారోకో నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ నాయకులు ప్రకటించారు. రైతుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో సర్పంచులు ఆడెపు నగేష్, రమావత్ కిషన్, రాయనబోయిన శ్రీను, కూన్ రెడ్డి రాజశేఖర్రెడ్డి, దూదిపాల అశ్విని రాజేందర్రెడ్డి, బి ఆర్ ఎస్ నాయకులు బొడ్డుపల్లి మహేందర్, దేపావత్ నరేందర్, తోటకూరి పరమేష్ యాదవ్, అర్వపల్లి నరసింహ, ఎర్ర యాదగిరి, రమావత్ శీను, కసిరెడ్డి సుధాకర్రెడ్డి, కత్తుల రమేష్, సైదులు, లోకేష్ నాయక్, నారాయణదాసు ఎంకన్న, రామస్వామి తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సబ్ స్టేషన్ ముందు ధర్నా..

నేరేడుచర్ల సెప్టెంబర్ 06 ( జనంసాక్షి): బిఆర్ఎస్ పార్టీ సమరభేరి కార్యక్రమంలో భాగంగా ఆదివారం నేరేడుచర్ల మండలం దిర్శించర్ల సబ్ స్టేషన్ వద్ద రైతులకు కోతలు లేని 24 గంటల విద్యుత్ అందించాలని బిఆర్ఎస్ పార్టీ పట్టణ, మండల, నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ విద్యుత్ కోతలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఏలినో ప్రభావంతో వర్షాలు లేక ఇప్పటికే రైతులు ఇబ్బందులు పడుతున్నారని, కరెంటు కోతలతో మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టుగా రైతుల పరిస్థితి ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు చేసింది ఏమీ లేదన్నారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రైతులకు 24 గంటల విద్యుత్ అందించిందని తెలిపారు. ప్రభుత్వం స్పందించి వెంటనే రైతులకు 24 గంటల కరెంటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అరిబండి సురేష్ బాబు, డిసిసిబి మాజీ డైరెక్టర్, మున్సిపల్ 03 కౌన్సిలర్ అప్పిరెడ్డి, మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, మాజీ మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయబాబు, మాజీ జెడ్పీటీసీ అన్నపురెడ్డి నారాయణ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ నాగండ్ల శ్రీధర్ బాబు, మాజీ గ్రంథాలయం చైర్మన్ గుర్రం మార్కండేయ, మండల పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి ఎల్లబోయిన లింగయ్య, మాజీ సర్పంచ్ నాగరాజు, బిఆర్ఎస్ నాయకులు పిచ్చిరెడ్డి, ఇంజమూరి రాములు, చిట్యాల శ్రీను, పార్థనబోయిన నాగరాజు, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ శాంతి కోసం ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలి




**సూర్యాపేట (జనంసాక్షి):** ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న యుద్ధ వాతావరణం, హింస, సామ్రాజ్యవాద దురాక్రమణలకు వ్యతిరేకంగా ప్రజలంతా ఐక్యంగా నిలబడి శాంతి కోసం ఉద్యమించాలని అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం రాష్ట్ర సమన్వయ ప్రధాన కార్యదర్శి కెవిఎల్ పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ధర్మభిక్షం భవనంలో జరిగిన ఆ సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. యుద్ధాల వల్ల సాధారణ ప్రజలే తీవ్రంగా నష్టపోతున్నారని, ముఖ్యంగా మహిళలు, పిల్లలు, పేదలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఆయుధ పోటీకి, యుద్ధాలకు వెచ్చిస్తున్న భారీ నిధులను ప్రజల సంక్షేమం, విద్య, వైద్యం, ఉపాధి రంగాలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రపంచంలో శాశ్వత శాంతి నెలకొల్పేందుకు దేశాల మధ్య స్నేహ సంబంధాలు, పరస్పర గౌరవం, సహకారం పెంపొందాల్సిన అవసరం ఉందన్నారు. మతం, కులం, ప్రాంతం పేరుతో ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నాలను తిప్పికొట్టాలని సూచించారు. శాంతి, సౌభ్రాతృత్వం, ప్రజాస్వామ్యం, మానవ హక్కుల పరిరక్షణ కోసం యువత, విద్యార్థులు, మేధావులు, ప్రజాసంఘాలు పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా మహాసభలు నిర్వహించడానికి సన్నద్ధం కావాలని పేర్కొన్నారు. సంఘ జిల్లా అధ్యక్షులు తోగిట్టి మురళి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులు బొమ్మగాని శ్రీనివాస్, కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు అనంతుల మల్లీశ్వరి, సహాయ కార్యదర్శి సారెడ్డి వెంకట్ రెడ్డి, గాలి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## వెంకటాపురంలో ఘనంగా బోనాల పండుగ వేడుకలు

**తుర్కపల్లి, సెప్టెంబర్ 6: (జనం సాక్షి)** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం వెంకటాపురం గ్రామంలో బోనాల పండుగ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పండుగలో భాగంగా గ్రామ మాజీ సర్పంచ్ కల్లూరి ప్రభాకర్ రెడ్డి తన స్వగృహం నుంచి అమ్మవారి ఫలహారం బండిని ఘనంగా ప్రారంభించి ఊరేగింపు నిర్వహించారు. పోతురాజుల వీరంగం, డప్పు చప్పుళ్ల నడుమ ఫలహారం బండి ఊరేగింపు ఉత్సాహభరితంగా సాగింది. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని డప్పు చప్పుళ్లకు అనుగుణంగా చిందులు వేస్తూ బోనాల సంబరాలను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు, యువత, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.



## జిట్ట బాలకృష్ణారెడ్డి కి ఘన నివాళులు

**వలిగొండ, సెప్టెంబర్ 6(జనంసాక్షి)** మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద జిట్ట బాలకృష్ణారెడ్డి వర్ధంతి సందర్భంగా పలువురు నాయకులు, అభిమానులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను స్మరించుకున్నారు.

## రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న దుండిగళ్ల అశోక్



**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 6 (జనంసాక్షి):** జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ కు చెందిన హరి యూనివర్సిటీ కన్వ శాంతి వనం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో కొండమల్లేపల్లి పట్టణానికి చెందిన శ్రీకాంతి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ దుండిగళ్ళ అశోక్ రాష్ట్ర స్థాయి అవార్డు ఎంపికైనారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల నుండి 900 మంది ఉపాధ్యాయ, అధ్యాపక వృత్తిలో కొనసాగుతున్న వారి నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అందులో 232 మందిని ఎంపిక చేయగా వారిలో దుండిగళ్ళ అశోక్ 79వ స్థానంలో నిలిచారు. ఆదివారం హైదరాబాదులో గల కన్వ శాంతి వనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకృష్ణారెడ్డి చేతుల మీదుగా అవార్డు అందజేశారు. రాష్ట్రస్థాయి అవార్డు అందుకున్నందుకుగాను శ్రీ క్రాంతి జూనియర్ అండ్ డిగ్రీ కళాశాల యాజమాన్యం అధ్యాపకులు సంతోషం వ్యక్తం చేశారు. సమాజ నిర్మాణంలో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో వారు చేసిన నిరంతర కృషికి అంకితభావానికి దక్కిన సరైన గుర్తింపు అని వారి విద్యా సేవలు మరెందరికో స్ఫూర్తిదాయకమని వారు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యారంగంలో మరిన్ని విజయాలు సాధించాలని మండల ప్రజలు, ఉద్యోగులు మీడియా మిత్రులు ప్రజాప్రతినిధులు శ్రేయోభిలాషులు ఆత్మీయులు బంధుమిత్రులు రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడు గ్రహీత దుండిగళ్ల అశోక్ కు శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు. అనంతరం ప్రముఖ విద్యావేత్త రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సీనియర్ పాత్రికేయులు శ్రీ క్రాంతి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ దుండిగళ్ళ అశోక్ తన సేవలను గుర్తించి రాష్ట్ర అవార్డు స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు స్వీకరించినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ విద్యార్థుల భవిష్యత్తుపై తన బాధ్యత మరింత పెరిగిందన్నారు. తనకు శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.



## గ్రంథాలయ చైర్మన్ గా బచ్చు రామారావు బాధ్యతలు

### ఆజిల్లా గ్రంథాలయ చైర్మన్ : వంగవీటి రామారావు

**హుజూర్‌నగర్ సెప్టెంబర్ 6 (జనంసాక్షి):** గ్రంథాలయ చైర్మన్ గా బచ్చు రామారావు ఆదివారం జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం బచ్చు రామారావు మాట్లాడుతూ హుజూర్‌నగర్ గ్రంథాలయాన్ని ఆదర్శ గ్రంథాలయంగా మార్చేందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో కృషి చేస్తానన్నారు. గ్రంథాలయానికి వచ్చే పాఠకులు నిరుద్యోగులకు అన్ని వసతులు కల్పిస్తామని తెలిపారు. తన నియామకానికి సహకరించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రంథాలయ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన బచ్చు రామారావు ను గ్రంథాలయ పెరిక కార్పొరేషన్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గెల్లి రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరుణ్ కుమార్ దేశముఖ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చక్కర వీరారెడ్డి, సాముల శివారెడ్డి, రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షుడు పోలిశెట్టి నరసింహారావు, దాసా నాగేశ్వరరావు, గ్రంథాలయ అధికారి కంచర్ల శ్రీధర్ రెడ్డి, కౌన్సిలర్స్ తదితరులు ఆయనను ఘనంగా శాలువాతో సత్కరించారు.

## మబ్బు అబ్బాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

**సెప్టెంబర్ (06)ఆత్మకూర్ (ఎం)జనం సాక్షి** మండలం లో ని పల్లెపహాడ్ గ్రామం లో ఇటీవల మరణించిన జేడి మంజుల కుటుంబాన్ని మబ్బు అబ్బాస్ ఫౌండేషన్ చైర్మన్ మబ్బు మహేష్ వారి కుటుంబాని పరామర్శించి వారి కుటుంబానికి ఐదు వేయిల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ మంజుల, ఉప సర్పంచ్ బతిని నరేష్, ఓఆ యూసుఫ్, మాజీ సర్పంచ్ హరిచంద్ర, సూగూరు హరిబాబు, గజ్జెల్లి జాని, గజ్జెల్లి గణేష్, జెడి ఎలెందర్, గజ్జెల్లి పరమేష్ గజ్జెల్లి పరుషరాములు, గజ్జెల్లి శంకరయ్య, ఇంధూరి నరేష్, గజ్జెల్లి పరుషరాములు, జేడి పరుశరాములు, గజ్జెల్లి చిన్న కిష్టయ్య, బోడపట్ల, గోపిరెడ్డి, మరియు మబ్బు అబ్బాస్ ఫౌండేషన్ సభ్యులు.. తదితరులు పాల్గొన్నారు.



# నూతన ఎస్ఐకి సన్మానం

**వలిగొండ, సెప్టెంబర్ 6( జనం సాక్షి )** వలిగొండ నూతనసబ్ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఏ. శ్రీకాంత్ రెడ్డిని శ్రీ మత్స్యగిరిలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ షేక్ సైదులు, గ్రామశాఖ అధ్యక్షుడు బీమనబోయిన బిక్షపతి, వార్డు సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, పాల సంఘం ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## బీసీలను కేవలం ఓటు బ్యాంకుగానే చూస్తున్నారు

### పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు తొర్ర విష్ణు



**సెప్టెంబర్ (06)ఆత్మకూర్ (ఎం) జనంసాక్షి** పద్మశాలి ఆడబిడ్డ అయిన కొండా సురేఖ ని మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయడాన్ని తీవ్రంగా ఖండించిన ప్రముఖ పారిశ్రామిక వేత్త , పద్మశాలి సంఘం అధ్యక్షులు తొర్ర విష్ణు . పద్మశాలి ఆడబిడ్డ కు రేవంత్ రెడ్డి సర్కార్ తీవ్ర అన్యాయం చేసిందని , బీసీలను చులకనగా చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు . బీసీలను కేవలం ఓటు బ్యాంక్ గా మాత్రమే చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు . ఇకనైనా బీసీ నేతలరా అగ్రవర్ణ రాజకీయ నాయకుల మాయ మాటలు నమ్ముతూ వారికి భజన చేస్తున్న ప్రతి ఒక్కరికి విజ్ఞప్తి చేస్తున్న మీరు వారిని గుడ్డిగా నమ్మితే మిమ్ములను వాడుకుంటూ వాళ్ళు అధికారంలో వుంటారు మీరు మాత్రం వారి కింద బానిస బతుకు అవుతుందని అన్నారు . మా ఇంటి పద్మశాలి ఆడబిడ్డ కొండా సురేఖ ని ఎందుకు బర్తరఫ్ చేశారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు . రెడ్డి నాయకులు ప్రశ్నించిన , ప్రెస్ మీట్ పెట్టి ఏది మాట్లాడిన తప్పు లేదు గాని అదే మా జాతి ఆడబిడ్డ మాట్లాడితే తప్పుపట్టి కక్ష సాదింపు చర్యలు తీసుకోవడం ఎంత వరకు సమంజసం అని ఇదేనా ప్రజా పాలన అంటే అని ప్రశ్నించారు .

# భగవద్గీత సర్వ మానవాళికి జీవిత మార్గదర్శిని

**సూర్యాపేట (జనంసాక్షి):**
శ్రీకృష్ణుడు ప్రబోధించిన భగవద్గీత సర్వ మానవాళికి జీవిత మార్గదర్శిని అని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, శ్రీ భారతీ తీర్థ సన్మాన గ్రహీత, ఆర్ష విద్య తపస్వి పశర్లపాటి శ్రీనివాస బంగారయ్య శర్మ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సీతారామ ఫంక్షన్ హాల్ లో గణపతి సచ్చిదానంద స్వామి వారి ఆశీస్సులతో దత్త విజయానంద తీర్థ స్వామీజీ వారి ఆదేశానుసారం నిర్వహించిన ద్వి సహస్ర గళ సంపూర్ణ భగవద్గీత పారాయణ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. కురుక్షేత్ర రణరంగంలో అర్జునుడు విషాదంలో మునిగిపోయినప్పుడు, శ్రీకృష్ణ పరమాత్ముడు అందించిన ఈ బోధనలు నేటి ఆధునిక కాలంలో ప్రతి ఒక్కరి ఒత్తిడిని, అజ్ఞానాన్ని తొలగించడానికి ఉపయోగపడుతున్నాయని అన్నారు. మనం చేసే ప్రతి పనిలో ఫలితంపై ఆశపెట్టుకోకుండా కర్తవ్యాన్ని నిర్వర్తించాలని, అప్పుడే మానసిక ప్రశాంతత లభిస్తుందని పేర్కొన్నారు. జీవితంలో సుఖాలు, కష్టాలు, గెలుపోటములు ఏవైనా ఎదురైనప్పుడు మనిషి ఒకేలా ఉండాలని అన్నారు. ప్రతి మానవుడు తన



పరిధిలో ధర్మాన్ని ఆచరించడమే ఆ భగవంతునికి ఇచ్చే గొప్ప అర్చన అని అన్నారు. ఒకే చోట ఒకే సమయంలో వేల మంది సాధకులతో పరమ పవిత్రమైన భగవద్గీత పారాయణం చేయడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని అన్నారు. సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని, శాంతిని, సద్భావనను పెంపొందించడానికి ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. అంతకుముందు దత్త పీఠంకు చెందిన రమ్యశ్రీ బృందం ఆధ్వర్యంలో భగవద్గీత సహస్ర గళార్చనను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, జిల్లా నాయకులు మొరిశెట్టి లక్షాది, నిర్వాహకులు బోనగిరి విజయ్ కుమార్, బ్రాహ్మండ్లపల్లి మురళీధర్, నరేంద్రుని విద్యాసాగర్, గోపారపు రాజు, ఈగ దయాకర్, సోమా శ్రీశైలం, తోట లచ్చయ్య, తాళ్లపల్లి రామయ్య, గుడిపాటి రమేష్, నూక రవిశంకర్, సోమా ప్రవీణ్, గుండా వెంకన్న, బోనగిరి నాగలక్ష్మి, వనం మాధవి, పట్టణ ప్రముఖులు, ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అమలు కానీ వాగ్దానాలు

**హాలియా జనం సాక్షి సెప్టెంబర్ 6**



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన 420 హామీలను నెరవేర్చకపోవడంపై, 1000 రోజుల దగా పాలనకు నిరసనగా నాగార్జునసాగర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నొముల భగత్ కుమార్ గారి ఆదేశాల మేరకు హాలియా మున్సిపాలిటీ పరిధిలో పారిశుధ్య కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హాలియా మున్సిపాలిటీలో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా లోపించిందని, ప్రజలకు మౌలిక సౌకర్యాలు కరువయ్యాయని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హాలియా మున్సిపల్ అభివృద్ధి కోసం అనేక నిధులు తీసుకువచ్చి పనులు చేపట్టినట్లు, కానీ ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి పనులు నిలిచిపోయాయని విమర్శించారు, ఈ కార్యక్రమంలో హాలియా మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వడ్డే సతీష్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ నల్గొండ సుధాకర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వర్ర వెంకటరెడ్డి, 3వ వార్డు ఇన్చార్జి అన్నెపాక శీను, 7వ వార్డు ఇన్చార్జి చిట్టిపోలు శీను, 8వ వార్డు ఇన్చార్జి పిల్లి వెంకట్, మున్సిపల్ మాజీ డైరెక్టర్లు సురభి రాంబాబు, బొమ్మిశెట్టి ఆంజనేయులు, యూత్ అధ్యక్షుడు పగడోజు సైదాచారి, యూత్ నాయకులు షేక్ హుస్సేన్, రావులపాటి ఎల్లయ్య, జానకిరాములు, కురాకుల రవి, కొండేటి అశోక్, బండి భాను చందర్, వంశీ, శ్రవణ్ కుమార్ తదితర బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఘన సన్మానం

**నేరేడుచర్ల, సెప్టెంబర్ 06 (జనంసాక్షి):**
మండలంలో గత ఎన్నో సంవత్సరాలు గా విధులు నిర్వహిస్తున్న విలేకరులను ఆదివారం వాసవి, వనితా క్లబ్బుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్థానిక శ్రీ కోదండ రామాలయం ఆలయంలో జర్నలిస్టులు టి. ఎన్ స్వామి, నరజాల వెంకటేశ్వరరావు, దొంతిరెడ్డి కరుణాకర్ రెడ్డి, యాగా శ్రీనివాస రావు, మానుకొండ రాంరెడ్డి, చామకూరి వీరయ్య గౌడ్, రావిరాల యుగంధర్, యారవ సురేశ్, సట్టు శ్రీను, గుంజ రవీందర్, గుంజ సురేశ్, సతీష్, సైదులు లను శాలవాలలతో సత్కరించి పెన్నులను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మెన్ కొణతం సత్యనారాయణ రెడ్డి, వాసవి, వనితా క్లబ్ అధ్యక్షులు నీలా రాంమ్మూర్తి, చారగుండ్ల మల్లిక, కార్యదర్శి చెరుకు రాము, కోశాధికారులు చారగుండ్ల వెంకటేశ్వర్లు, జగిని శ్రీవాణి, ఇంపాక్ట్ డైరెక్టర్ వీరవల్లి శ్రీలత, పూర్ణచంద్రారెడ్డి, భొనగిరి అంజయ్య, గుండా సత్యనారాయణ, గోళ్ళ సుధాకర్, నీలా శ్రీను, తడకమల్ల పరమేశం, గజవెల్లి వెంకటేశ్వర్లు, గరిణె వాసు, గరిణే జ్యోతి, చక్కా లక్ష్మణ రావు తదితరులు ఉన్నారు.

## సాగు బావి మైసమ్మకు ఘనంగా బండ్లు బోనాలు

**ఆత్మకూరు (ఎం) జనం సాక్షి సెప్టెంబర్ (06)**
మండల కేంద్రంలో సాగు బావి మైసమ్మ కు నమ్ముకున్న వారికి ఆరాధ్య దేవత అయిన రైతులు మొక్కు దారులు అమ్మవారికి ఉదయం నుండే పూజలు నిర్వహించి ఎవరికి వారు బోనాలు సమర్పించి సాయంత్రం బండ్లతోపాటు ట్రాక్టర్లతో గుడి చుట్టూ ఊరేగించారు. అమ్మవారి దయతో అందరు బాగుండాలని కోరుకొని పూజలు నిర్వహించారు. అనంతరం బావు ల దగ్గరికి వెళ్ళిన వాళ్ళు వనభోజనాలు నిర్వహించారు. అనంతరం దేవుని కృపతో ఒక సారి గా వాన పడడంతో రైతులు ఆనందోత్సవంతో సంబరాలు చేసుకున్నారు. అన్ని అఖిలపక్ష పార్టీల నాయకులు అమ్మవారికి పూజలు చేశారు.

## సంతానలేమి సమస్యకు ఆధునిక వైద్యంతో పరిష్కారం

**సూర్యాపేట (జనంసాక్షి):**



మారుతున్న జీవనశైలి, మానసిక ఒత్తిడి కారణంగా ప్రస్తుత సమాజంలో సంతానలేమి సమస్యలు పెరుగుతున్నాయని, అత్యాధునిక వైద్య విధానాల ద్వారా ఈ సమస్యలను అధిగమించి సంతాన సాఫల్యత సాధించవచ్చని ప్రముఖ సంతాన సాఫల్య నిపుణురాలు, బూన్ ఐవిఎఫ్ అండ్ ఫెర్టిలిటీ సెంటర్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ గరిమెళ్ల సీత పేర్కొన్నారు. బూన్ ఐవిఎఫ్ అండ్ ఫెర్టిలిటీ సెంటర్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరం విజయవంతమైన సందర్భంగా పట్టణంలోని ట్రిబుల్ ఆర్ ఫంక్షన్ హాలులో ఆదివారం సంతానం పొందిన పలువురు దంపతులతో కలిసి విజయోత్సవ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సీత గరిమెళ్ల మాట్లాడుతూ సంతాన సమస్యలతో బాధపడుతున్న నిరుపేద, మధ్యతరగతి దంపతులకు భరోసా కల్పించేందుకే వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ శిబిరానికి మంచి స్పందన లభించిందని, ఎంతోమంది దంపతులకు అవగాహన, మార్గదర్శనం అందించామని వివరించారు. సంతాన సమస్యలు ఉన్నవారు ఎలాంటి సంకోచం లేకుండా సరైన సమయంలో నిపుణులైన వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకోవాలని సూచించారు. బూన్ ఐవిఎఫ్ ద్వారా జిల్లాలో 18 మంది తల్లిదండ్రులు నేడు తమ సంతానంతో సంతోషంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది మహేష్, సిబ్బంది సతీష్, విష్ణు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ అమ్మ జాతర మహోత్సవ కార్యక్రమం

**చింతలపాలెం(జనంసాక్షి):**
చింతలపాలెం మండలం దొండపాడు గ్రామంలో వేంచేసియున్న గ్రామ దేవత ముత్యాలమ్మ జాతరను పురస్కరించు కొని గ్రామంలోని ప్రజలు దేవాలయానికి డప్పుల శబ్దాలు, ప్రబాలతో ఊరేగింపుగ్ గా వచ్చి గ్రామ దేవతను ఆరాధించి మొక్కు బడులు, కానుకలు అమ్మవారికి సమర్పించు కున్నారు, కార్యక్రమాన్ని ఉద్దేశించి ముత్యాలమ్మ దేవాలయ చైర్మన్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ వర్షాలు బాగా కురిసి పంటలు పుష్కలంగా పండి గ్రామ ప్రజలందరూ సంతోషంగా ఉండాలని దేవతను కోరుకు న్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ చెన్నకేశి వెంకయ్య యాదవ్, గ్రామ పెద్దకాపులు, అన్ని పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు, గ్రామ ప్రజలు, మహిళా సోదరిమణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మేరు సంఘం బలోపేతానికి కృషి చేయాలి

సూర్యాపేట (జనంసాక్షి):
జిల్లా కేంద్రంలోని పీఎస్ఆర్ సెంటర్ లో ఆదివారం నూతనంగా ఏర్పాటు చేసిన పట్టణ మేరు సంఘం కార్యాలయాన్ని అడ్వకేట్ మేడిగ ఈశ్వర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈశ్వర్ కుమార్ మాట్లాడుతు నూతనంగా ఎన్నికైన కమిటీ సంఘ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయాలని అన్నారు. మేరు సంఘ పట్టణ అధ్యక్షులు మునగాల సతీష్ మాట్లాడుతూ సంఘ బలోపేతానికి చేయాలని కోరారు. ప్రభుత్వం 50 సంవత్సరాలు దాటిన మేరు కులస్తులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, మేరు కులాన్ని బిసి డి నుండి బిసి ఏ గ్రూప్ కు మార్చాలిని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మేరు సంఘం కార్యదర్శి కర్నె ఉపేందర్, కోశాధికారి తెంబరేణి కృష్ణ, గట్ల సిద్ధప్ప, తెంబరేణి వీరేష్, కీర్తి వెంకటేశ్వర్లు మేడిగ శ్రీనివాస్, నిమ్మల వెంకటేశ్వర్లు, వాడపల్లి మురళి, గట్ల సువర్ణ, టెంబరేణి సరస్వతి, గట్ల వర్సమ్మ, మునగాల రమాదేవి, తెంబారిని దివ్య, దీకొండ మల్లేష్,



దీకొండ శోభ, రామగిరి జ్యోతి, అదిమూల శ్రీనివాస్, అదిమూల మహాలక్ష్మి, మేడిగ మహేశ్వరీ, వాడపల్లి రాజేష్, వాడపల్లి దివ్య, రామగిరి శివసాయి తదితరులు పాల్గొన్నారు.



## భవిష్యత్తు అంతా ఎలక్ట్రిక్ వాహనాలదే

**సూర్యాపేట (జనంసాక్షి):**
భవిష్యత్తు అంతా ఎలక్ట్రిక్ వాహనాలదే అని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని నూతన వ్యవసాయ మార్కెట్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఆద్య ఈవీ వరల్డ్ ఎంజీ వన్ భూమి ఎలక్ట్రికల్ బైక్, ఆటో షోరూంను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్, నిర్వహణ తక్కువ ఖర్చు ఉండటంతో వాహనదారులు ఎలక్ట్రికల్ వాహనాల వైపు మొగ్గుచూపుతున్నారని అన్నారు. ప్రపంచానికి పర్యావరణ కాలుష్యం ముప్పుగా మారిన నేపథ్యంలో విద్యుత్ వాహనాల వాడకం తప్పనిసరైందని అన్నారు. వాహనదారులకు నాణ్యమైన సేవలను అందించాలని అన్నారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ ఎంజీ వన్ కంపెనీ ఎలక్ట్రిక్ వాహనాలు సామాన్యులకు అందుబాటులో ఉండేలా, పర్యావరణ హితమైన, తక్కువ ఖర్చుతో కూడిన ప్రయాణాన్ని అందించే లక్ష్యంతో తయారు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్, కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, పిడమర్తి కీర్తి లవన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్షాది దండు మైసమ్మ ఆలయ చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, అబ్దుల్ రహీం, కంపెనీ ఎండి సుప్రీత్ రెడ్డి, జిల్లా డీలర్ బూర మల్సూర్ గౌడ్, శుభం ఈవీ కోర్ మెంబర్ అమరగాని రాములు గౌడ్, వీరారెడ్డి, నిర్వాహకులు బానోతు పాపయ్య చిలుకమ్మ, సంజయ్ కుమార్, నారాయణ, జనార్ధన్, ప్రవీణ్ కుమార్, మజుబుద్దిన్, లక్ష్మణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# 60 ఏళ్ల సాగునీటి గోసకు తెర.. తుమ్మలచెరువుకు గోదావరి జలాలు

## కేసీఆర్ కల.. రేగా కాంతారావు కృషి ఫలితమేనన్న బీఆర్ఎస్ శ్రేణులు

**అశ్వాపురం సెప్టెంబర్ 6 (జనంసాక్షి):** దశాబ్దాలుగా సాగునీటి కోసం ఎదురుచూస్తున్న తుమ్మలచెరువు ఆయకట్టు రైతుల కల సాకారమవుతోందని బీఆర్ఎస్ శ్రేణులు పేర్కొన్నారు. సీతారామ ప్రాజెక్టు, మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం ద్వారా తుమ్మలచెరువుకు గోదావరి జలాలు చేరడం బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన సాగునీటి కార్యక్రమాల ఫలితమేనని అన్నారు. తెలంగాణ ఏర్పడిన అనంతరం అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ సాగునీటి రంగానికి ప్రాధాన్యత ఇచ్చారని, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ముందుచూపుతో తుమ్మలచెరువు ఆయకట్టుకు నీరు అందించేందుకు చేసిన కృషి, ప్రభుత్వంపై సాగించిన పోరాటం ఫలించిందని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం ద్వారా తుమ్మలచెరువుకు గోదావరి జలాలు రావడం రైతులకు కొత్త భరోసాను కల్పించిందన్నారు. అదేవిధంగా ఎర్రబొక్కల చెరువు, చింతలచెరువు, తీగల చెరువు, ఎలకలగూడెం, కొత్తచెరువు, మామిళ్లవాయి, వెంకటాపురం తదితర చెరువులతో పాటు మండలంలోని అన్ని చెరువులకు సాగునీరు అందించేలా మారెళ్లపాడు ప్రాజెక్టు అసలు డిజైన్ ప్రకారం పనులు చేపట్టాలని ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ డిమాండ్ చేసింది. అవసరమైన అదనపు నిధులు కేటాయించి పనులను త్వరితగతిన ప్రారంభించి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరింది. తుమ్మలచెరువుకు గోదావరి జలాలు చేరడంతో బీఆర్ఎస్ శ్రేణులు, మహిళలు గంగమ్మ తల్లికి పసుపు, కుంకుమ, పాలాభిషేకం చేసి హారతులు ఇచ్చారు. అనంతరం కేసీఆర్, రేగా



కాంతారావు చిత్రపటాలకు పాలాభిషేకం చేసి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. రైతుల పొలాలకు సాగునీరు అందడం ద్వారా వ్యవసాయానికి మరింత ఊతం లభిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.





# మండలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన వైఫల్యాలపై బిఆర్ఎస్ పోరుకు సిద్ధం

### - నేడే ఛలో కామేపల్లి 'ప్రజావాణి'లో వినతి పత్రం అందజేత
### - మండల కేంద్రంలో తహసిల్దార్ మండల పరిషత్ కార్యాలయం ముందు ధర్నా

**కామేపల్లి, సెప్టెంబర్ 6 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో ఇచ్చిన హామీలను అవలంబిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం వ్యతిరేక విధానాలను చిప్పిగొట్టేందుకు ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ పోరుకు సిద్ధం కావాలని కార్యకర్తలకు ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ మాజీ మండల అధ్యక్షుడు అంతోటి అచ్చయ్య అన్నారు కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలు,ఇతర హామీలను నెరవేర్చడంలో విఫలమైందంటూ బిఆర్ఎస్ పార్టీ సోమవారం మండల కేంద్రంలో నిరసన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.?ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ రేపు ఉదయం 10:30 గంటలకు కామేపల్లి మండల తాసిల్దార్ కార్యాలయం నందు ధర్నా మండల పరిషత్ కార్యాలయం లో జరిగే 'ప్రజావాణి'లో వినతి పత్రం సమర్పించనున్నట్లు మాజీ మండల అధ్యక్షుడు అంతోటి అచ్చయ్య విలేకరులతో మాట్లాడుతూ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నిరసన ర్యాలీ ముట్టడి ధర్నా కార్యక్రమంలో ఇల్లందు నియోజక వర్గం మాజీ ఎమ్మెల్యే నియోజవర్గం ఇన్చార్జ్.బానోత్ హరిప్రియ ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. మండలంలోని పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు అభిమానులు అనుబంధ సంఘాల నాయకులు మహిళలు ఉదయం 10:00 గంటల కు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన పిలుపు నిచ్చారు.

### నేడు సిపిఐ కార్యాలయంలో

# రౌండ్ టేబుల్ సమావేశం

**గిరిజన యువతీ శిరీష హత్యోదంపై కార్యాచరణ**
**రాజకీయ, ప్రజా, సామాజిక సంఘాల ఆధ్వర్యంలో సమావేశం**
**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**

**కొత్తగూడెం క్రైమ్, సెప్టెంబర్ 06 (జనంసాక్షి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం, కౌటిగూడెం గ్రామానికి చెందిన గిరిజన యువతీ హత్యా, అత్యాచారం ఘటనపై రాజకీయ, ప్రజా, సామాజిక సంఘాల ఆధ్వర్యంలో



సోమవారం ఉదయం 11.30గంటలకు సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా తెలిపారు. ఆదివారం అయన మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివి ఉద్యోగం చేస్తూ కుటుంబానికి అండగా నిలుస్తున్న ఆదివాసీ బిడ్డను అత్యంత కిరాతకంగా హతమార్చడం హేయమైన చర్య అని, మానవ సమాజానికే మచ్చ అని, ఇలాంటి దారుణాలపై ప్రతిఒక్కరు స్పందించాలన్నారు. రౌండ్ టేబుల్ సమావేశంలో కార్యాచరణ రూపొందించి బాధితురాలి కుటుంబానికి న్యాయం జరిగేవరకు ఉద్యమాలు చేపడతామని స్పష్టం చేశారు. రాజకీయపక్షాలు, ప్రజా, సామాజిక సంఘాలు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సాబీర్ పాషా కోరారు.

# బడీ వీడు పిల్లల భవిష్యత్తే దైవం

## 36 ఏళ్ల విద్యాసేవకు అంకితం అత్యున్నత పురస్కారం

**కామేపల్లి, సెప్టెంబరు 6 (జనంసాక్షి):** గ్రామీణ ప్రాంత విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం అంకితభావంతో పనిచేసిన ఉపాధ్యాయుడికి తగిన గౌరవం దక్కింది. సుదీర్ఘ 36 ఏళ్ల విద్యా ప్రస్థానంలో ఎన్నో సవాళ్లను అధిగమించి, నిరంతర విద్యాసేవలందించిన కామేపల్లి మండలానికి చెందిన ఎస్జీటీ ఉపాధ్యాయుడు సపావట్ కిషన్ ప్రతిష్టాత్మక తెలంగాణ రాష్ట్ర "ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు"కు ఎంపికయ్యారు.



**గడ్డి ఇంటి నుంచి అవార్డు స్థాయికి..**

నాడు లకావత్ పింకోడి ఇల్లు,ఒక చిన్న గడ్డి ఇంటి నుంచి ప్రారంభమైన ఆయన పాఠశాల ప్రయాణం.. కీర్తిశేషులు ఎస్.కె. మహబూబ్ ఉపాధ్యాయుడు పాఠశాల, యూపీఎస్ తాళ్లగూడెం బడి మీదుగా సాగింది. 2000వ సంవత్సరంలో ఎస్జీటీ ఉపాధ్యాయుడిగా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి విద్యార్థుల అభ్యసన నైపుణ్యాలు పెంచడమే లక్ష్యంగా శ్రమించారు. ఐటీడీఏ అధికారుల ప్రోత్సాహంతో అనేక వినూత్న విద్యా ప్రణాళికలు రూపొందించి, అమలు చేశారు. గ్రామం నుంచి కొడంగల్ వరకు సాగిన ఈ ప్రయాణంలో నిత్యం పిల్లల భవిష్యత్తు కోసమే పరితపించారు.

**నా వెనుక ఉన్నది ప్రజాభిమానమే:**

ఈ విశిష్ట పురస్కారం లభించడంపై కిషన్ టీచర్ సంతోషం వ్యక్తం చేశారు."నా జీవితంలో ఇదొక మరచిపోలేని మైలురాయి. ఈ అవార్డు గౌరవం నా ఒక్కడిదే కాదు.. నాకు వెన్నుదన్నుగా నిలిచిన నా తల్లిదండ్రులు, టేకుల తండా, సూర్య తండా, తాళ్లగూడెం, కామేపల్లి మండల ప్రజలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రింట్ ఉఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు, శ్రేయోభిలాషులందరిదీ" అని స్పష్టం చేశారు. తనకు నేరుగా,ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికీ ఆయన పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

# పాల్వంచలో "ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్"

### - మేయర్, డిప్యూటీ మేయర్ పర్యవేక్షణలో పారిశుద్ధ్య కార్యక్రమం

**కొత్తగూడెం క్రైమ్, సెప్టెంబర్ 6 (జనం సాక్షి ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణ పరిదిలోని నవభారత్ నుంచి



ఇందిరా కాలనీ వరకు ఆదివారం ఉదయం 8 గంటల నుంచి ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ నిర్వహించారు. రోడ్డుకు ఇరువైపులా పేరుకుపోయిన చెత్త, వ్యర్థాలతో పాటు సెంటర్ డివైడర్‌ను పూర్తిస్థాయిలో శుభ్రం చేసే కార్యక్రమాన్ని మేయర్, డిప్యూటీ మేయర్ స్వయంగా పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులతో పాటు మున్సిపల్ శానిటేషన్ అధికారి అశోక్ చౌహాన్ పాల్గొన్నారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచే లక్ష్యంతో మున్సిపల్ సిబ్బంది యుద్ధ ప్రాతిపదికన పారిశుద్ధ్య పనులు చేపట్టారు. అదేవిధంగా రోడ్డు మధ్యలో ఉన్న మొక్కలను పరిరక్షించడం, వాటికి క్రమం తప్పకుండా నీరు అందించడం వంటి అంశాలపై మేయర్ గణేష్, డిప్యూటీ మేయర్ లలిత కుమారి ప్రత్యేక దృష్టి సారించారు. కార్మికులతో కలిసి దగ్గరుండి పనులను పర్యవేక్షిస్తూ.. శుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారు. పాల్వంచ పట్టణాన్ని పరిశుభ్రంగా, పచ్చదనంతో తీర్చిదిద్దేందుకు మున్సిపాలిటీ చేపడుతున్న ఈ ప్రత్యేక డ్రైవ్‌పై ప్రజలు కూడా సహకరించి చెత్తను రోడ్లపై వేయకుండా, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కోరారు.

# TAIKA ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్-2026లో అబ్దుల్ నుమాన్ సత్తాకటాలో కాంస్యం..

## కుమితిలో బంగారం"బెస్ట్ ఫైటర్" అవార్డుతో అదరగొట్టిన పాల్వంచ యువ క్రీడాకారుడు

**కొత్తగూడెం క్రైమ్, సెప్టెంబర్ 6 (జనంసాక్షి):** హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో సెప్టెంబర్ 6న నిర్వహించిన ౧౦ఎ౫౦ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్?2026లో పాల్వంచకు చెందిన యువ కరాటే క్రీడాకారుడు అబ్దుల్ నుమాన్ అద్భుత ప్రతిభ కనబరిచి పలు విజయాలు సాధించాడు. పాల్వంచకు చెందిన నవోదయ కరాటే ఇన్‌స్టిట్యూట్‌లో శిక్షణ పొందుతున్న బ్రౌన్ బెల్ట్ క్రీడాకారుడు అబ్దుల్ నుమాన్.. మాస్టర్ ఏ. రాంబాబు ఆధ్వర్యంలో ఈ పోటీల్లో పాల్గొని తన ప్రతిభను చాటుకున్నాడు. ఛాంపియన్‌షిప్‌లో కటా విభాగంలో కాంస్య పతకం, కుమితి విభాగంలో బంగారు పతకం సాధించాడు. అంతేకాకుండా అద్భుతమైన పోరాట ప్రతిభ కనబరిచినందుకు "బెస్ట్ ఫైటర్" అవార్డును కూడా అందుకున్నాడు. ఒకే ఛాంపియన్‌షిప్‌లో బంగారు, కాంస్య పతకాలతో పాటు బెస్ట్ ఫైటర్ అవార్డు సాధించడం పట్ల నవోదయ కరాటే ఇన్‌స్టిట్యూట్ మాస్టర్ ఏ. రాంబాబు హర్షం వ్యక్తం చేశారు. అబ్దుల్



నుమాన్ క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర సాధనతో ఈ స్థాయికి ఎదిగాడని, భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అబ్దుల్ నుమాన్ సాధించిన విజయం పాల్వంచతో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, తెలంగాణ రాష్ట్రానికి



గర్వకారణమని పలువురు క్రీడాభిమానులు, తల్లిదండ్రులు, శ్రేయోభిలాషులు అభినందించారు. విజేత అబ్దుల్ నుమాన్‌తో పాటు ఆయనకు శిక్షణ అందిస్తున్న మాస్టర్ ఏ. రాంబాబుకు పలువురు అభినందనలు తెలిపారు.



తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం మహాసభ అధ్యక్షులు అమరావతి లక్ష్మీనారాయణ హాలియా పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మంచుకొండ ప్రభాకర్ మర్యాదపూర్వకంగా కలిసి ఆర్యవైశ్య కార్పొరేషన్ మరియు ఆర్యవైశ్య సమస్యల గురించి చర్చించారు.

**జనంసాక్షి హాలియా**

# ప్రజల గుండెల్లో చిరస్థాయిగా కాంగ్రెస్ ప్రభుత్వం ముద్ర

**○కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన 1000ఈరోజు ముగించుకున్న**

**○సందర్భంగా మండలంలో సంబరాలు**



**ఆళ్లపల్లి సెప్టెంబర్ 6(జనంసాక్షి)**
మండల కేంద్రంలోని మర్కోడు గ్రామపంచాయతీలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన(1000)రోజుల ప్రజా పాలన ముగిసిన సందర్భంగా సంబరాలు అంబరాన్నంటాయి. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్లపల్లి వెంకన్న మాట్లాడుతూ పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు,డిసిసి అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్నల ఆదేశాల మేరకు ఆదివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు మర్కోడు గ్రామపంచాయతీ సర్పంచ్ సుతారి రమాదేవి,ఉప సర్పంచ్ వగలబోయిన సతీష్,ఆళ్లపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వాసం శ్రీకాంత్ మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచే ఆరు గ్యారంటీల ప్రాతిపదికగా ప్రజాక్షేమమే పరమావధిగా పరిపాలిస్తోందని కొనియాడారు రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు మహిళలకు, యువతులకు, ట్రాన్స్‌జెండర్లకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో పాటు,(43 లక్షల) కుటుంబాలకు రూ.(500)లకే వంటగ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని అన్నారు ఉచిత బస్సు ప్రయాణంతో మహిళలకు నెలకు దాదాపు రూ.(3,000)పైగా ఆదా అవుతోంది.53 లక్షలకు పైగా పేద,మధ్యతరగతి కుటుంబాలకు (200)యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ (జీరో బిల్లు)అందిస్తూ నెలకు రూ(1,000)నుండి రూ (1,500)వరకు కరెంట్ బిల్లుల భారాన్ని తగ్గించామని అన్నదాతల కోసం రూ.2 లక్షల వరకు రుణమాఫీ అమలు చేసి(25 లక్షల)కు పైగా రైతు కుటుంబాలను అప్పుల బాధల నుంచి విముక్తి చేశామని తెలిపారు వరి పంటకు రూ.(500)బోనస్, ఉచిత విద్యుత్, రైతు బీమా, నష్టపరిహారంతో వ్యవసాయాన్ని పండుగల మార్చామని అన్నారు సొంతింటి కల నెరవేర్చేందుకు మొదటి విడతగా(4.50లక్షల) ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని ప్రతి అర్హ కుటుంబానికి రూ.(5 లక్షల)ఆర్థిక సహాయం అందిస్తున్నామని రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.(10లక్షల)కు పెంచామని తెలిపారు కొత్తగా15లక్షల పైచిలుకు రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ,2.25 లక్షల కొత్త పింఛన్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు.ప్రజల ఆశయాలకు అనుగుణంగా రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ రెండోసారి భారీ మెజారిటీతో అధికారంలోకి రావడం ఖాయమని ప్రతిపక్షాలు ఇప్పుడైనా బుద్ధి తెచ్చుకోవాలని విమర్శించార.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్ కే పర్వీన్,కేక్కర్ల సునీత,జలగం సాయి,భరత్,సిహెచ్ శేఖర్,సుతారి కృష్ణ,వెంకటాచారి,కొలగాని శ్రీకాంత్,వీరభద్ర చారి,బి రవి,రాము,ఇనుముల బిందు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.



## జర్నలిస్టులను ఘనంగా సత్కరించిన వాసవి క్లబ్

**చంద్రుగొండ, సెప్టెంబర్ 6 (జనంసాక్షి):**
జర్నలిస్టు డేను పురస్కరించుకొని చంద్రుగొండ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం జర్నలిస్టులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులకు శాలువాలు కప్పి, నోట్‌బుక్స్, పెన్నులు అందజేసి, స్వీట్లు పంపిణీ చేశారు.వాసవి క్లబ్ మండల అధ్యక్షుడు విన్ కుక్కడపు నాగేశ్వరరావు, కార్యదర్శి సంక సునీల్, ట్రెజరర్ విన్ కుక్కడపు కుశల్ ప్రసాద్ మాట్లాడుతూ.. సమాజంలోని సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయడంలో జర్నలిస్టుల పాత్ర అమోఘమన్నారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లోనూ జర్నలిస్టులు నిర్భయంగా సేవలందించారని కొనియాడారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు నాయకులు పాల్గొన్నారు.

## ఉప సర్పంచ్ ఎడ్ల సుబ్బారావు కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి తుమ్మల



**పెనుబల్లి సెప్టెంబర్ 6 (జనంసాక్షి)**
పెనుబల్లి మండలం ఎడ్ల బనీజర గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ ఎడ్ల సుబ్బారావు కుటుంబ సభ్యులను ఆదివారం ఎడ్ల బంజర గ్రామంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరామర్శించారు. ఎడ్ల సుబ్బారావు మూడు రోజుల క్రితం తీవ్రమైన గుండె నొప్పితో మృతి చెందారు. విషయం తెలుసుకున్న తుమ్మల నాగేశ్వరరావు ఎడ్ల బంజర గ్రామానికి చేరుకుని సుబ్బారావు నివాస గృహంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎడ్ల సుబ్బారావును ఎడ్ల బంజర్ గ్రామ పంచాయితీ ప్రజలు ఉపసర్పంచ్ గా రెండుసార్లు ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఆయన సతీమణి కూడా ఎంపీటీసీగా పనిచేశారు. సుబ్బారావుకు భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. తుమ్మల వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు సోమరాజు సీతారామారావు, పసుమర్తి విశ్వనాధ్, మిట్టపల్లి కిరణ్ కుమార్, గ్రామ సర్పంచ్ రాజని రాంబాబు తదితరులు ఉన్నారు.




## ఖమ్మంలో ఆటో కార్మికుల భారీ నిరసన ర్యాలీ

**ఖమ్మం కార్పొరేషన్, సెప్టెంబర్ 6 (జనంసాక్షి )**
ఆటో కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పిలుపుతో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఖమ్మం నియోజకవర్గంలో ఆటో కార్మికులతో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు సత్తార్ మియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఖమ్మం నగర బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, పాషా, మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళి ప్రసాద్ ,మాజీ కార్పొరేటర్ మక్బుల్ పాల్గొని మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి, వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ఆటో కార్మికులకు సంవత్సరానికి 12,000 ఆర్థిక సాయం అందిస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని అమలు చేయకుండా ఆటో కార్మికులను మోసం చేసిందని వారు ఆరోపించారు. ప్రభుత్వాలు మారినప్పుడు గత ప్రభుత్వాల కంటే మెరుగైన సంక్షేమం, సౌకర్యాలు కల్పించాల్సిన పాలకులు, అందుకు విరుద్ధంగా ఈరోజు ఆటో కార్మికుల జీవనోపాధిని దెబ్బతీస్తూ రవాణా రంగాన్ని సంక్షోభంలోకి నెడుతున్నారని,ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించే వరకు బీఆర్ఎస్ పార్టీ వారి పక్షాన నిలబడి పోరాడుతుందనఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసి ఆటో కార్మికులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కార్మిక నాయకుడు మాటూరు లక్ష్మీనారాయణ , మొహమ్మద్ ఠాగూర్, చాంబర్ ఆఫ్ కామర్స్ నాయకులు మెంతుల శ్రీశైలం , మాజీ కార్పొరేటర్ పాలడుగు పాపారావు, బోజట్ల రామ్మోహన్,మాజీ నగర ప్రచార కానర్యదర్శి షకీన, మాజీ నగర ఎస్టీ సెల్ అధ్యక్షుడు వాంకుడోత్ సురేష్, జిల్లా శ్రీను, ఉల్లోజు శ్రీనివాసు,షేక్ ఉస్మాన్, ఆరంపల వీరభద్రం, కందాల వీరేందర్, షేక్ సద్దాం,దండగల రాంబాబు, మాధవి, ూని పాషా,నవీన్, బి సైదా, బి రాజా, కస్తాల ఉపేందర్,పోతనబోయిన నవీన్,వీరన్న,సురేష్,పీ ఉపేందర్, ప్రసాద్, గుగులోత్ నవీన్, కోటి, రవి, జానీ,వెంకటి,రవి,రమేష్,వీరభద్రం,నాగరాజు, ప్రవీణ్,శివాయి గూడెం సైద , రాజా, నవీన్ తదితరులు ఆటో యూనియన్ నాయకులు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వార్డుల్లో పారిశుద్ధ్య పడకేసింది

### సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు చేపట్టాలి

### వెయ్యి రోజుల కాంగ్రెస్ వైఫల్యాలను ప్రశ్నించిన మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి



**కొత్తగూడెం 6 సెప్టెంబర్ జనంసాక్షి**
కొత్తగూడెం కార్పొరేషన్ వ్యాప్తంగా పారిశుధ్యం పడకేసిందని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి ధ్వజమెత్తారు. ఆదివారం 15వ డివిజన్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి పర్యటించి స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనలో వార్డుల్లో మౌలిక సదుపాయాలను కల్పించలేదని చెప్పారు. వర్షాలు పడుతున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు రాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టలేదని విమర్శించారు. కనీసం బ్లీచింగ్ పౌడర్ కూడా చల్లడం లేదని అన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో పారిశుధ్య నిర్వహణ కోసం స్వచ్ఛ ట్రాలీలను ఏర్పాటు చేశారని చెప్పారు. కానీ వాటిని నేడు సక్రమంగా వినియోగించడం లేదని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ప్రతి ఇంటికి డస్ట్ బిన్ పంపిణీ చేశారని గుర్తు చేశారు. ఎక్కడి చెత్త అక్కడే దర్శనమిస్తుందని మండిపడ్డారు. వార్డుల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, తాగునీరు అందించి వీధి దీపాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. 6 గ్యారంటీలు, 420 హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని విమర్శించారు. మహిళలను నమ్మించి నట్టేట ముంచారని అన్నారు. పెన్షన్ పెంచలేదని, ప్రతి మహిళకు రూ.2500 ఇస్తానని హామీని అమలు చేయలేదని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమాన్ని సమపాళ్లలో అందించారని కొనియాడారు. వెయ్యి రోజుల కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# రైతు బీమా తరహాలో ఉపాధి కూలీలకూ రూ.5 లక్షల బీమా ఇవ్వాలి

### పనిచేసే ప్రదేశంలో ప్రమాదవశాత్తు మృతి చెందిన కూలీ కుటుంబాలను ఆదుకోవాలి: దండి రాములు

**అశ్వాపురం, సెప్టెంబర్ 6 (జనంసాక్షి):**
రైతు బీమా తరహాలో ఉపాధి హామీ పథకం కింద పనిచేసే కూలీలకు కూడా రూ.5 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు దండి రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అశ్వాపురం మండలం మల్లెలమడుగు గ్రామపంచాయతీలో ఆయన మాట్లాడుతూ.. ఉపాధి హామీ జాబ్‌కార్డు కలిగి పనులు చేస్తున్న కూలీలు పని ప్రదేశంలో ప్రమాదవశాత్తు మృతి చెందితే, వారి కుటుంబాలు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు. రైతు కుటుంబాలకు రైతు బీమా ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తున్నట్లే, ఉపాధి హామీ కూలీలకు కూడా రూ.5 లక్షల ఉపాధి హామీ బీమా పథకం అమలు చేయాలని కోరారు. పేద కూలీ కుటుంబాలకు ఈ పథకం ఎంతో భరోసానిస్తుందని, కేంద్ర?రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే చర్యలు తీసుకోవాలని దండి రాములు విజ్ఞప్తి చేశారు.

